మల్లేపల్లిలో పారిశుద్ధ్యంపై అవగాహన

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో శుక్రవారం జీహెచ్‌ఎంసీ సర్కిల్ 12 పారిశుద్ధ్య విభాగం అధికారులు ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దోమల నివారణ,చెత్త తొలగింపు,తరలింపు తదితర విషయాలపై పలు సూచనలు చేశారు. – మెహిదీపట్నం

మధుమేహంపై అవగాహన

కాచిగూడ,ఆగస్టు 23: మధుమేహంపై ప్రజలకు సరైన అవగాహన లేక అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని హ్యుమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మధుమేహం ఉన్నవారు ఎలాంటి అనారోగ్య సమస్యలకు గురికాకుండా ఉండటానికి, షుగర్ స్థిరంగా ఉండటానికి హ్యుమానిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాధి గ్రస్తులకు ప్రత్యేక వ్యాయామం, ఆహార నియమాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు షుగర్‌పై అవగాహన కల్పించడానికి కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 9949238492లో సంప్రదించాలని కోరారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు చేయరా?

–రెండు నెలలుగా పట్టించుకోని వాటర్‌వర్క్స్ అధికారులు

బాగ్‌అంబర్‌పేట డివిజన్ వైభవ్‌నగర్‌లో గాయత్రి టవర్స్ వద్ద వాటర్ వర్క్స్‌డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఓ మ్యాన్‌హోల్ వద్ద గుంతపడి ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై స్థానికులు సంబంధిత అధికారులకు సమాచారం అందిస్తే వారు వచ్చి అడ్డుగా వాటర్‌వర్క్స్ బోర్డు పెట్టి వెళ్లారు. కానీ మరమ్మతులు చేయలేదు. ఇది పెట్టి కూడా రెండు నెలలు కావస్తున్నది. రెండు నెలలుగా మరమ్మతులు చేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రాత్రిపూట ఇక్కడ చీకటిగా ఉండడంతో వాహనదారులు బోర్డు తగిలి కిందపడుతున్నారు. కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – అంబర్‌పేట, ఆగస్టు 23

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ పావని తదితరులు

చిక్కడపల్లి,ఆగస్టు 23: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. గాంధీనగర్‌లోని అరుంధతీ నగర్ బస్తీలో శ్రీ మైసమ్మ అమ్మవారి విగ్రహ పతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. పూర్ణ కుంభాభిషేకం, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్, స్థానిక కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహా తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు రాకేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాబ్జీ, దేవాలయ కమిటీ సభ్యులు మెరుగు శ్రీనివాస్ యాదవ్, కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, కమిటీ సభ్యులు తీగల శ్రీనివాస్ గౌడ్,పి.యాదగిరి ముదిరాజ నాగుల ప్రకాశ్ గంగపుత్ర, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ, సీవరేజీ సమస్యలు లేకుండా చూడాలి

కాలనీల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

మెహిదీపట్నం ఆగస్టు 23: కాలనీలు, బస్తీల్లో సీవరేజీ, డ్రైనేజీ సమస్యలు లేకుండా జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సమన్వయంతో పనిచేయాలని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మల్లేపల్లి,విజయ్‌నగర్ కాలనీలలో కార్పొరేటర్లు జాఫర్‌ఖాన్,డాక్టర్ షేక్ ఖాసీం ,జీహెచ్ ఎంసీ,జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ పర్యటించారు. ఈ సందర్భంగా సీవరేజీ లైన్ నిర్మాణాలపై పలు ప్రతిపాదనలు చేశారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కోదండరామ్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న హోంగార్డుల ప్రతినిధులు

కాచిగూడ,ఆగస్టు 23: 2016 నుంచి కారుణ్య నియామకాలు నిలిపివేశారని,గత ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం హోంగార్డులను క్రమబద్ధీకరణ చేయాలని హోంగార్డుల ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పని ఒత్తిడితో అనారోగ్య కారణాల వల్ల అనేక మంది హోంగార్డులు మరణిస్తున్నారని, అందుకు హోంగార్డుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్సీ, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌కు హోంగార్డుల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు.కాచిగూడలో వారు మాట్లాడుతూ హోంగార్డుల కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి సమస్యలను పరిష్కరించాలని కోదండరామ్‌కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, తహేర్‌బాయ్, జాయింట్ సెక్రటరీ ఎస్.నారాయణరెడ్డి, అశోక్, రాజేంద్ర ప్రసాద్, గోపాల్‌నాయక్, మోహన్, ఏడుకొండలు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల నిరసన: కోలకత్తాలోని ఆర్‌జీకార్ మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థినిపై దారుణ హత్యకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలంటూ కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం విద్యార్థులు శుక్రవారం వర్సిటీ ఆవరణలోని దర్బార్ హాల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. – సుల్తాన్‌బజార్,ఆగస్టు 23

రాజకీయాలకతీతంగా డివిజన్ అభివృద్ధి

కాచిగూడ,ఆగస్టు 23: రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. డివిజన్‌లోని కుద్బిగూడ,చెప్పల్‌బజార్ తదితర ప్రాంతాల్లో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో పొల్యూషన్ వాటర్ రాకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. కనీస సదుపాయాలను కల్పించేందుకు యుద్ధ ప్రతిపాదిక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, ఏతా భావన, వెంకటేశ్‌యాదవ్,సాయిబాబా, నాగరాజు, రవియాదవ్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిరు సంగీత విభావరి

ముషీరాబాద్, ఆగస్టు 23 : కళారవిందం సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన చిరు సినీ గీతాల విభావరి శ్రోతలను అలరించింది. గాయనీ, గాయకులు రేణురా, కాశ్యప్, నాగేందర్, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, సత్యదీప్తి, స్వర కళ్యాణి, భార్గవి, చైతన్య, సవిత తదితరులు ఆలపించిన మధురగీతాలు రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు పాల్గొని ప్రముఖ కవి, సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజను సత్కరించారు. ఈ

సుద్దాల అశోక్ తేజను సత్కరిస్తున్న వంశీ రామరాజు

కార్యక్రమంలో కళారవిందం వ్యవస్థాపకుడు రామ్‌కుమార్, దైవజ్ఞ శర్మ, వి.వెంకట్‌రావు, సిహెచ్ త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

'బీసీల సమస్యలపై మిలిటెంట్ పోరాటం'

కాచిగూడ,ఆగస్టు 23: కేంద్రం బీసీల సమస్యలను పరిష్కరించకుంటే మిలిటెంట్ పోరాటాలు చేస్తామని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి హెచ్చరించారు. కాచిగూడలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అహింసా మార్గంలో కేసీఆర్ చేసిన తెలంగాణ ఉద్యామాన్ని చూసి సోనియాగాంధీ భయపడి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని, అదేమార్గంలో బీసీ సమస్యలపై బీసీలంతా ఏకతాటిపై ఉంటూ మోదీ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. బీసీల సమస్యలు పరిష్కరించకుంటే వేలాది మంది బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. బీసీలకు రావాల్సిన హక్కులను కల్పించకుండా మోదీ ప్రభుత్వం అణిచివేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

టోలిచౌకిలో కార్వాన్ ఎమ్మెల్యే పర్యటన

ప్రజలకు సౌకర్యాలను మెరుగు పరచడానికి ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్,జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు,నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ,నసీరుద్దీన్‌తో కలిసి టోలిచౌకి,నానల్‌నగర్ ,గోల్కొండ డివిజన్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు వర్షం కారణంగా కలుగుతున్న ఇబ్బందులపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. – మెహిదీపట్నం

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి,ఆగస్టు 23: సీఎంఆర్ఎఫ్‌ను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ సూచించారు. గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ముఠాగోపాల్ లబ్ధిదారులకు అందజేశారు.అడిక్‌మెంట్, ముషీరాబాద్ డివిజన్లకి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ కింద 11 మందికి మంజూరైన రూ. 3 లక్షల 37 వేలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముషీరాబాద్, అడిక్‌మెంట్, గాంధీనగర్ డివిన్ డివిజన్ల అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాకేశ్‌కుమార్, శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, దీన్ దయాళ్ రెడ్డి, అస్లాం, భాస్కర్, బల్వంత్ రాజ్ పాల్గొన్నారు.

తపాలా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చిక్కడపల్లి, ఆగస్టు 23: భారత ప్రభుత్వ తపాలా శాఖ వారి పథకాలు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్‌కుమార్ అన్నారు. తపాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను జనప్రియ అబోడ్స్ అపార్ట్‌మెంట్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ పోస్టాఫీసు ద్వారా అమలు కాబడుతున్న పథకాలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్, పోస్టాఫీసు అసిస్టెంట్ సూపరిటెండెంట్ సాగర్ దండపూడి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు ప్రకాశం పంతులు



ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

రవీంద్రభారతి,ఆగస్టు 23: ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు అసమాన ధైర్య సాహసాలు కల మహానుభావుడు, పరిపాలనాదక్షుడు అని , ఈనాటి యువతరానికి స్ఫూర్తిదాయమని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు.ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 153 జయంతిని శుక్రవారం అసెంబ్లీ ఎదురుగా ఉన్న టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి వెంకయ్యనాయుడు విచ్చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎం.వెంకయ్యనాయుడు మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు.నేటి తరం యువత ప్రకాశం పంతులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీ రామచంద్రరావు, ప్రకాశం పంతులు మనవళ్ళు టంగుటూరి శ్రీరామ్, టంగుటూరి ప్రకాష్, బీజేపీ నేత రామచంద్రరావు, నిరంజన్,సీబీరెడ్డి, రాజశేఖర్,హనుమంతరావు గుండాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ మిషన్‌పై విద్యార్థులకు అవగాహన

సుల్తాన్‌బజార్,ఆగస్టు 23: చంద్రయాన్ మిషన్‌పై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేందుకు గాను ఫ్లాగ్ ఆన్ మూన్ క్యాంపెయిన్‌ను నిర్వహిస్తున్నట్లు ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎన్ రఘునందన్ కుమార్ పేర్కొన్నారు.ఈ మేరకు శుక్రవారం అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో చంద్రయా న్ మిషన్-3 చంద్ర మండలంపై అడుగుపెట్టి సంవత్సరం పూర్తైన సందర్భంగా సొసైటీ ఆధ్వర్యంలో అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన ఎన్‌సీఈఆర్‌ఐ సైంటిస్ట్ జీవీ రమణ,స్కూల్ ప్రిన్సిపాల్,అధ్యాపకులతో కలిసి ఫ్లాగ్ ఆన్ మూన్ పోస్టర్‌ను ఆవిష్కరించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ పరిధిలోని 150 వార్డులలోని 150 పాఠశాలలో ని అధ్యాపకులు,విద్యార్థులకు చంద్రయాన్ మిషన్‌పై అవగాహన కల్పించేందుకు గాను ఆగస్టు నుంచి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

ఫుట్‌పాత్‌పై మహిళ మృతి

కాచిగూడ,ఆగస్టు 23: అనారోగ్యంతో ఫుట్‌పాత్‌పై మహిళ మృతి చెందింది. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఏపీ, రేణుగుంట,తర్కంపాడు గ్రామానికి చెందిన ప్రసాద్ భార్య తళమల్ల అరుణ కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఫుట్‌పాత్‌పై శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం ఉస్మానియా దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు అదృశ్యం

ధనుష్ (ఫైల్) శిల్ప నారిగాడే

అబిడ్స్,ఆగస్టు 23: ఇద్దరు అదృశ్యమైన ఘటన మంగళహాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇందిరానగర్,చర్చిగల్లీకి చెందిన లక్ష్మణ్ కుమారుడు ధనుష్(13) ఈ నెల 22న ఇంట్లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా వెళ్ళి తిరిగి రాకపోవడంతో తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు చేశారు.

మరో ఘటనలో....

ఇంట్లో నుంచి వెళ్ళిన యువతి అదృశ్యమైన ఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోడేకి ఖబర్‌కు చెందిన శిల్ప నిరగాడే(20)పై వేట్ జాబ్ చేస్తుంది.కాగా ఈ నెల 14న జాబ్ నిమిత్తం ఇంట్లో నుండి వెళ్ళిన యువతి తిరిగి రాకపోవడంతో కంగారుపడ్డ కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.

కార్మికులకు మరిన్ని నూతన విధానాలు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్

చిక్కడపల్లి, ఆగస్టు 23 : రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సేవల సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి అనేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్మికశాఖ అదనపు కమిషనర్, భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కార్యదర్శి డాక్టర్ ఇ.గంగాధర్ అన్నారు.కార్మికుల సంక్షేమం కోసం అనేక నూతన విధానాలను తీసుకొస్తున్నామన్నారు. శుక్రవారం ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని కార్మిక శాఖ కార్యాలయంలో జిల్లాల కార్మిక శాఖ అధికారులకు బయోమెట్రిక్ , ఐరిస్ పరికరాలను అందజేశారు. అనంతరం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ గంగాధర్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అందించే లేబర్ కార్డులకు (బీఓసీ) ఆధార్, ధృవీకరణ, ఇతర మార్పులు సులభతరం చేసే విధంగా అన్ని విధాలుగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం ఆగస్టు 23: విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ విద్యుత్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ ఆలపాటినగర్ ఫీడర్,11 కేవీ మార్కెట్ యార్డు ఫీడర్,11 కేవీ కాలాబంగ్లా ఫీడర్,11 కేవీ ప్రశాంత్‌నగర్ ఫీడర్,11 కేవీ సాలె నగర్ ఫీడర్,11 కేవీ ఆదిత్యనగర్ ఓవర్‌హెడ్ ఫీడర్,11 కేవీ మినీ ఓయూ కాలనీ ఫీడర్ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ ఓ ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 ఉంచి 11 : 30 వరకు

దిల్‌షాద్‌నగర్,అయోధ్యనగర్,ఎస్‌బి కాలనీ,అరవింద్ ఐ హస్పిటల్,సంతోష్‌నగర్,మిలన్ గార్డెన్

ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు...

పద్మనాభనగర్,లక్ష్మీనగర్,కరోల్‌బాగ్, సాయిబాబా టెంపుల్, పీఅండ్‌టీ కాలనీ,కాస్టిటు కాస్ట్,రేతిబౌలి పెట్రోల్ పంప్,భోజగుట్ట వాటర్ ట్యాంక్,పిల్లర్ నంబర్ 68,బహదూర్ యార్ జంగ్ కాలనీ,లెదర్ ఫ్యాక్టరీ,సత్యనారాయణ నగర్,రూఫ్ గార్డెన్ ప్రాంతాలు

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 :30 వరకు..

కాలాబంగ్లా,హకీంపేట్,పటేల్ గల్లీ, సనా హోటల్, గౌసియా రవూఫ్ మసీద్ లైన్,ఎన్‌ఎస్‌ఎఫ్ కాలనీ

ఉదయం 10 :30 నుంచి 11 వరకు...

ఎన్‌ఆర్ఐ కాలనీ,కేజీఎన్ హోటల్, ప్రశాంత్‌నగర్,బాపూఘాట్,పెన్షన్ పురా,లంగర్ హౌస్ మార్కెట్,అంబేద్కర్‌నగర్,లక్ష్మీనగర్,మిలటరీ హాస్పిటల్,ఇందిరానగర్,ఫ్లోర్ మిల్

ఉదయం 11 నుంచి 11: 30 వరకు..

సాలెనగర్ కంచ,ధాన్ కోట ప్రాంతాలు

ఉదయం 11 : 30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు...

ప్రోఆగ్రో సీడ్స్,ఆదిత్యనగర్,సూర్యనగర్,ఛాబ్రా ఎన్‌క్లేవ్,మెరాజ్ కాలనీ, ఝాన్సీలక్ష్మీబాయి కాలనీ,మహబూబ్ గార్డెన్,ఝాన్సీనగర్,7 టూంబ్స్, రాఘవ కాలనీ ప్రాంతాలు

మధ్యాహ్నం 12 నుంచి 12:30 వరకు..

మినీ ఓయూ కాలనీ, గ్యాస్ గోడౌన్ ప్రాంతాలు

ముషీరాబాద్ పరిధిలో..

ముషీరాబాద్, ఆగస్టు 23: టీఎస్ఎస్‌పీడీసీ ఆజామాబాద్ డివిజన్ 11కేవీ విద్యానగర్, నారాయణగూడ, బతుకమ్మ కుంట పీడర్ల విద్యుత్ లైన్‌ల మరమ్మతుల కారణంగా శనివారం(నేడు) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆజామాబాద్ డివిజన్ ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

జ్ఞానాన్ని అందించడంలో బీఎస్ రాములు కృషి

25 ఏళ్ళ తెలంగాణంపై విశేష చర్చ : 25 కొత్త పుస్తకాలు ఆవిష్కరణ

బీఎస్.రాములును సత్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి,ఆగస్టు 23: సామాజిక న్యాయమే రచయిత బి.ఎస్.రాములు లక్ష్యం అని తన రచనలతో ఉపన్యాసాలతో జీవన నైపుణ్య కార్యశాలలు నిర్వహించిన తాత్వికవేత్త అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ ముఖ్య కార్యదర్శి కవి డా. ఎ.విద్యాసాగర్ అభినందించారు. జన చైతన్య మార్గాన్వేషకుడు బీఎస్.రాములు గొప్ప సృజనశీలి అని కవిత్వాత్మకంగా ఆయన కొనియాడారు. శుక్రవారం రవీంద్రభారతి విశాల సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రచయిత,సామాజిక తాత్విక విశ్వవిద్యాలయం, తెలంగాణ భాషా సాంస్కృతిక , సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రచయిత, తెలంగాణ బీసీ కమిషన్ తొలిచైర్మన్ బి.ఎస్.రాములు75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అమృతోత్సవ వేడుకల సందర్భంగా పాతికేళ్ళ తెలంగాణ సాహిత్యంపై సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన డా.ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ మానవీయ అసమానతల సమాజంలో ప్రేమను జ్ఞానాన్ని పెంపొందించడానికి విశేషంగా కృషిచేస్తున్న బిఎస్ .రాములు ధన్యజీవి అని , పాత బాటపై తనదైన కొత్త రాళ్ళు పాతిన గొప్ప తాత్వికవేత్త అని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ చైర్మన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న,అల్లం నారాయణ, ఘంటా చక్రపాణి, డా.ఎస్వీ సత్యనారాయణ, అనిశెట్టి రజిత, డా.కాలువ మల్లయ్య, పాశం యాదగిరి,డా.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 23: ఉన్నత విద్యా ప్రమాణాలను పాటించడంలో విజయనగర్ కాలేజ్ ఆఫ్ కామర్స్ కళాశాల చేస్తున్న కృషి అభినందనీయమని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.ఈ మేరకు శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడి టోరియంలో విజయనగర్ కాలేజ్ ఆఫ్ కామర్స్ స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కళాశాలలో చదివిన విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో విశిష్టమైనదన్నారు.

కామర్స్ విద్యార్థులకు సమాజంలో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని అన్నారు.ఈ కార్య క్రమంలో కళాశాల సెక్రటరీ రాజ మహేందర్ రెడ్డి,ఓయూ కామర్స్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ప్రొఫెసర్ కృష్ణ చైతన్య,కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ భట్టు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉమా మహేశ్వరికి జమున-వంశీ జాతీయ పురస్కారం

పద్మశ్రీ ఉమా మహేశ్వరికి పురస్కారాన్ని అందజేస్తున్న కేవీ రమణాచారి

ముషీరాబాద్, ఆగస్టు 23: ప్రజానటి డాక్టర్ జమున రమణారావు జన్మదినంగా శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలుపురి అలరించింది. పలుపురు గాయనీ, గాయకులు అలపించిన మధుర గీతాలు పలువురిని రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ముఖ్యఅతిథి పాల్గొని ప్రముఖ సంస్కృత హరికథా భాగవతారిణి పద్మశ్రీ ఉమా మహేశ్వరికి జమున–వంశీ జాతీయ పురస్కారం–24ను అందించి ఘనంగా సత్కరించారు. వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వోలేటి పార్వతీశం, కృష్ణ, కళా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'జర్నలిస్తుల గొంతుకగా మారుతా'

రవీంద్రభారతి,ఆగస్టు 23 : పత్రికా సంపాదకుడిగా జర్నలిస్తుల కష్టసుఖాలపై తనకు ఎంతో అవగాహన ఉందని, చట్టసభలో వారి గొంతుకగా నిలబడతానని ఎమ్మెల్సీ సియాసత్ ఉర్దూ దిన పత్రిక సంపాదకులు అమెర్ అలీఖాన్ భరోసా ఇచ్చారు.తెలంగాణ శాసన మండలి సభ్యులుగా ఇటీవల ఆయన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లోని టీయూడబ్ల్యుజే కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్